దేవాలయాల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి: దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎంతో అవసరం అని... తన వంతు తాను ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గురువారం మైలార్‌దేవ్‌పల్లి కాటేదాన్‌లోని శ్రీకన్యకా పర మేశ్వరి ఆలయంలో నిర్వహించిన చండీహోమం , ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్య క్రమంలో బీఎస్‌రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన మంచి కంటి సత్యనారాయణ ఆలయ అభివృద్ధి కోసం రూ. 1,01,116లను విరాళంగా ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆలయ నిర్వాహకులకు అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ... ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆలయం లో చండీహోమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. దేవాలయం అభివృద్ధి కోసం విరాళం అందజేసిన సత్యనారాయణను అభినం దించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్‌దాస్‌గౌడ్, ఆర్యవైశ్య మహాసభ అధ్య క్షుడు లక్ష్మీనారాయణగుప్తా, అర్థం లక్ష్మ య్యగుప్తా, సోమ శ్రీనివాస్ గుప్తా, శేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న దృశ్యం

వీధి దీపాలు వెలిగేలా చూడాలని వినతి


డీసీకి వినతి పత్రమిస్తున్న మాజీ కౌన్సిలర్ వెంకటేష్

మైలార్‌దేవ్‌పల్లి: కాలనీలో వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాబుల్‌రెడ్డిన గర్ మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ పేర్కొన్నారు. ఈ మేరకు జీహెచ్‌ఎంసీ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్‌కు గురువారం వినతి పత్రం సమర్పిం చారు. రెండు నెలలుగా శివరాంపల్లి రైల్వే గేట్ నుంచి బాబుల్ రెడ్డినగర్ వెళ్లే ప్రధాన రహదారి రాత్రి సమయంలో చీకటిగా ఉంటుందని డీసీకి ఆయన వివరించారు. మహిళలు రాత్రి సమయం లో అటు నుంచి వెళ్లడానికి భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గ్లోబల్ పాఠశాల నుంచి పోచమ్మ దేవాలయం వరకు అంతా చీక టిమయంగా మారిందని కమిషనర్‌కు వివరిం చారు. దసరా పండగ వరకు కాలనీలో విద్యుత్ దీపాలు వెలుగేలా చూడాలని కోరారు. కమిషనర్ స్పందించి వెంటనే విద్యుత్ దీపాల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నేతలు వెం కటేష్, కార్తీక్ ముదిరాజ్, అనిల్ లింగాయత్, భగవాన్‌దాస్ రాయుడు, కుమార్, రిషీ, సంతోష్ కుమార్, ఆనంద్, జాహంగీర్ పాల్గొన్నారు.

అక్రమ రెడీమిక్స్‌లను తొలగించండి

మణికొండ: జనావాసాలకు పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తూ ప్రజలకు ఇబ్బం దులను కలిగిస్తున్న అక్రమ రెడీమిక్స్‌లను వెం టనే తొలగించాలని బీఆర్‌ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు డి.సీతారాం డిమాండ్ చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మైహోం అవతార్, హాల్ మార్క్ వినిసియా గేటెడ్ కమ్యూనిటీలలో నివసిస్తున్న ప్రజలు వాటితో ప్రతి రోజూ పడుతున్న ఇబ్బందులను గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... రాత్రి, పగలు తేడా లేకుండ పెద్ద శబ్దాలతో అవి నడవటంతో పాటు వాటికి వచ్చి పోయే వాహనాలతో రోడ్డం తా పాడై పోయిందన్నారు. దుమ్ము, ధూళితో ప్రజలకు శ్వాస కోశ వ్యాధులు వస్తున్నాయ న్నారు. పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు కె.ధన్‌రాజ్, నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ఎ.లక్ష్మణ్‌రావు, రాజేంద్రప్రసాద్, కె.కృష్ణస్వామి, గౌతమ్‌రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


రెడీమిక్స్ ప్లాంట్లను పరిశీలించిన బీఆర్‌ఎస్ నాయకులు

ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

హెచ్‌సీయూ వీసీ ప్రొఫెసర్ బీజేరావు


మాట్లాడుతున్న జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్ రాకేష్ తదితరులు

రాయదుర్గం: మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు సూచించారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్‌లోని హెల్త్ సెంటర్, సైకలాజికల్ కౌన్సిలింగ్ యూనిట్ సం యుక్త ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం థీమ్‌తో మానసిక ఆరోగ్యం కరపత్రాన్ని గురువారం ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సగం మంది కార్యాలయంలోనే గడుపుతారని, కాబట్టి సానుకూల మానసిక, సామాజిక, మానసిక అల వాట్లను కలిగి ఉండటం ఆరోగ్యకరమైన మన స్సుకు ఎంతో అవసరమన్నారు. క్యాంపస్‌లోని అన్ని కార్యాలయాల్లో సానుకూల మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసు కోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.కా ర్యక్రమంలో హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్, హెల్త్ సెంటర్ వైద్యబృందం, సైకలాజి కల్ కౌన్సెలింగ్ యూనిట్ బృందం పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రాకేష్ హాజరయ్యారు. మండల పరిధిలోని ఏఎ న్‌ఎంలు, హెల్త్ సెంటర్ సిబ్బందికి మానసిక సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ శైలజ, సీహెచ్‌ఓ సీహెచ్ స్వామి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జానపద నృత్యాలు



గోల్కొండ: ఆగాపూర్‌కు చెందిన విశ్వేశ్వర ఆర్ట్స్ అకాడమీ కళాకారులు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చేసిన నృత్యాలు ఆకట్టుకు న్నాయి. అకాడమీ వ్యవస్థాపకులు చుక్క గణేష్, పోతరాజు అమృత్‌కుమార్ నేతృత్వంలో నాలుగు కళాబృందాలు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మో త్సవాల్లో పాల్గొని అక్కడి వారిని ఆకట్టు కున్నాయి. గోండు, కొమ్ము, కోయ, లంబాడ, మాతురి నృత్యాలు చేసిన కళాకారులు శభాష్ అనిపించుకున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

గౌలిపురా: రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తు లను మొఘల్‌పురా పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పి.నాగ దుర్గా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..మొఘల్ పురా పోలీస్‌స్టేషన్ పరిధిలోని నషేమాన్‌నగర్ హను మాన్ ఆలయం సమీపంలో షేక్ ఆయాజ్, సయ్యద్ అబ్దుల్ ఖదీర్‌లు స్థానిక ప్రాంతాల ప్రజల నుంచి తక్కువ ధరలకు రేషన్ బియ్యం, గోధుమలను కొను గోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. విశ్వ సనీయమైన సమాచారం అందుకున్న మొఘల్‌పురా పోలీసులు దాడులు నిర్వహించి ఆయాజ్, సయ్యద్ అబ్దుల్ ఖదీర్‌లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి వద్ద నుంచి 15.9 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 4.2 క్విం టాళ్ల గోధుమలు, మహేంద్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.


మణికొండ భాగ్యలక్ష్మి కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మణికొండ గార్డన్ కాలనీలో...

వైభోగం.. 'సద్దుల' సంబురం

- ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు
- బతుకమ్మలతో ఆడిపాడిన మహిళలు

మణికొండ: దసరా పండగ సందర్భంగా నిర్వ హించే బతుకమ్మ ఉత్సవాలు మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల వారీగా నిత్యం పెద్ద ఎత్తున మహిళలు బతు కమ్మ, దాండియా ఆడుతున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి సాయం త్రం వాటిని ఒక చోటకు చేర్చి మహిళలు సామూ హికంగా వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మలు ఆడుతున్నారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు మహిళా కౌన్సిలర్‌లు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.


కోకాపేట గ్రామంలో బతుకమ్మ ఆడిన మహిళలు


వట్టినాగులపల్లిలో బతుకమ్మలతో మహిళలు


నార్సింగిలో బతుకమ్మలతో మహిళలు


ఖానాపూర్‌లో బతుకమ్మలతో మహిళలు


ఖానాపూర్‌లో సద్దుల బతుకమ్మ ఆడిన మహిళలు


శివాజీనగర్ కాలనీలో...


కోకాపేట లాన్ గేటెడ్ కమ్యూనిటీలో...


అలకాపూర్ ఎంజీ పార్కులో...


రాజేంద్రనగర్‌లో...

ఇంటి నుంచి అదృశ్యమై.. చెరువులో శవమై...

రాజేంద్రనగర్: ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి చెరువులో శవమై తేలిన సం ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరి ధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమా చారం మేరకు... హనుమాన్‌నగర్ ప్రాం తానికి చెందిన నిరంజన్(30) రాళ్లు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 8వ తేదీన ఉదయం ఇంటి నుంచి బయటికి వెళ్లిన నిరంజన్ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాం తాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆయన జాడ తెలియలేదు. గురువారం ఉదయం పత్తికుంట చెరువులో ఓ శవం తేలి ఉందని స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. స్థాని కులు మృతదేహాన్ని పరిశీలించి నిరంజ న్‌గా గుర్తించారు. ఈ విషయాన్ని కుటుం బ సభ్యులకు తెలపడంతో వారు వచ్చి పరిశీలించి నిరంజన్‌గా నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీ సులు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



గచ్చిబౌలి: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గచి ్చబౌలి ఎస్‌ఐ భానుప్రకాశ్ తెలి పిన వివరాల ప్రకారం.. కొం డాపూర్‌లోని ఆర్బర్ ఇంటర్నేషనల్ స్కూ ల్‌కు ఎదురుగా ఉన్న టీస్టాల్ ఫుట్‌పా త్‌పైన ఒక గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం పడి ఉంది. స్థానికులు సమా చారం ఇవ్వగా, పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకొని పరిశీలించగా, చనిపోయిన వ్యక్తి వయస్సు 30 నుంచి 35 ఏళ్లు ఉం టుందని చెప్పారు. మృతుడు బ్లూరంగు జీన్స్, బ్లూ, బ్లాక్ రంగు గల్లల చొక్కా ధరించి ఉన్నాడు. ఎడమవైపు ఛాతీపై శ్రీదేవి అనే టాటూ ఉంది. ఎడమచేయి మీద వీరా అనే టాటూ ఉంది. కుడి చేతిపై అమ్మ, నాన్న, వీడీ అనే టాటూ ఉంది. తెలిసిన వారు ఉంటే 9490617127 నంబ రులో సంప్రదించాలన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు భేష్


నిత్యావసరాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పద్మావతి

బండ్లగూడ: పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో గొప్పవని బండ్ల గూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాప య్యయాదవ్ అన్నారు. 7వ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు, వాటర్ లైన్‌మెన్ కార్మికులకు, జవాన్లకు దసరా పండుగ సందర్భం గా నిత్యావసర సరుకులు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ... ఏటా దసరాను పురస్కరించుకొని కార్మికులకు తనవంతుగా నిత్యావసర సరుకులు, దుస్తులను పం పిణీ చేస్తున్నామన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

రతన్ టాటా మరణం తీరనిలోటు

అత్తాపూర్: ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా భౌతికంగా లేక పోవడం సామాన్య, మధ్య తరగతి ప్రజలతోపాటు ఎందరో వ్యాపారవేత్తలకు తీరని లోటు అని అత్తాపూర్ మహేంద్ర షోరూం యజమాని ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజకీయ నాయకుడు రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. దిగువ తరగతి కుటుంబాల అవస రాల కోసం టాటా ఇండికా లాంటి కారును మార్కెట్‌లోకి తీసుకొ చ్చి తన వ్యక్తిత్వం ఏంటో ఇతర వ్యాపార దిగ్గజాలకు చూపెట్టింద న్నారు. భారతదేశ స్వయం సమృద్ధికి బాటలు వేసిన మహ నీయుడని ఆయన కొనియాడారు. అలాంటి వ్యక్తులను ఆదర్శం గా తీసుకొని తాను వ్యాపార రంగంలో రాణిస్తున్నట్లు రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు.

అత్తాపూర్‌లో రేమండ్ షోరూమ్ ప్రారంభం


జ్యోతి వెలిగిస్తున్న అజహరుద్దీన్

అత్తాపూర్: అత్తాపూ ర్‌లో నెలకొల్పిన రేమం డ్ షోరూమ్‌ను గురు వారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజ రైన టీం ఇండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజహరుద్దీన్ జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. అనంతరం అజహరుద్దీన్ మాట్లా డుతూ... షోరూమ్‌లో బ్రాండెడ్ దుస్తులు అందుబాటు ధరల్లో లభిస్తాయన్నారు. నిర్వాహకులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మనస్సులు పొందాలని సూచించారు.

పార్కు స్థలానికి ఇచ్చిన ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయండి

శేరిలింగంపల్లి: సుదర్శన్‌నగర్ కాలనీ పార్కు స్థలానికి ఇచ్చిన ఎల్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలంటూ శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డికి జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం వినతిపత్రం అందజేశారు.సర్వే నంబరు 88/1, 89/1, మరియు 87లలో 14 ఎకరాల్లో 1989లో సుదర్శన్‌నగర్ లే అవుట్‌లో ఏర్పాటు చేశారని వివరించారు. లేఅవుట్ ఏర్పాటు సమయంలో 3,477 గజాల్లో పార్కు, కామన్ స్థలాలు కాలనీ వాసుల అవసరాల కోసం చూపారని తెలిపారు. వినతి పత్రాన్ని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి కూడా అందజేసినట్టు చెప్పారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు రాజేంద్రనగర్ సర్కిల్, జోన్ పరిధిలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వాడవాడలా ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా గురువారం హోమాలు, కుంకుమార్చన తదితర పూజ కార్యక్ర మాలను భక్తులు పెద్ద ఎత్తున నిర్వహించారు.

– రాజేంద్రనగర్ జోన్ బృందం


బండ్లగూడలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్


లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్


కోట మైసమ్మ ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు


మణికొండ భాగ్యలక్ష్మి కాలనీ దుర్గామాత ఆలయంలో కౌన్సిలర్‌లు


అమ్మవారికి హారతి పడుతున్న మహిళలు


గ్రీన్ సిటీ పోచమ్మ దేవాలయం వద్ద భక్తులు


బుద్వేల్ అమ్మవారి ఆలయం వద్ద...


రాంబాగ్‌లో దుర్గామాతగా...


కాళికానగర్‌లో...


హైదర్‌గూడ అలీపోచమ్మ దేవాలయంలో...


అత్తాపూర్‌లో హోమంలో పాల్గొన్న భక్తులు


కట్ట మైసమ్మ దాలయంలో...


మణికొండ కేవీఎంఆర్ గార్డెన్‌లో ఉత్తరన్ బాంగియా సమితి సభ్యులు